క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి విరాళం



నరసరావుపేట: మండలంలోని ఇసప్పాలెంలో వేంచేసియున్న మహంకాళీ అమ్మవారి దేవాలయ పునర్నిర్మాణం కోసం పట్టణంలోని శ్రీనివాస డైమండ్ హోల్ అండ్ జ్యూయలరీ ప్రొప్రయిటర్ ఆత్మకూరి జగన్‌మోహనరావు, వెంకట విజయలక్ష్మి దంపతులు రూ.2 లక్షల విరాళం సమర్పించారు. శనివారం ఆలయ కార్య నిర్వహణాధికారి టి.సుధాకర రెడ్డికి ఆయన కార్యాలయంలో దాతలు చెక్కును అందించారు. దేవస్థానంకు విరాళం ఇచ్చే దాతలకు ఆదాయపన్ను సెక్షన్ 80–జి కింద పన్ను మినహాయింపు ఉంటుందని ఈవో పేర్కొన్నారు.

విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ



నరసరావుపేట: ప్రతిభ చూపించిన 20 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2,500లు చొప్పున రూ.50 వేలు ఉపకార వేతనాలను బయో స్టాడ్ కంపెనీ ప్రతినిధులు అందజేశారు. శనివారం కోటప్పకొండలోని త్రికోటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంపెనీ ప్రతినిధులు నాగభూషణరావు, రామబ్రహ్మం, డిస్ట్రిబ్యూటర్ కోట జానకిరామయ్య అందజేశారు. కార్యక్రమంలో గ్రామంలోని వెంకటకృష్ణా ఎంటర్ ప్రైజెస్ అధినేత ఏరువ రామగణేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏజీఎం బాలకృష్ణారెడ్డికి ఘన సన్మానం



నరసరావుపేట: స్థానిక ప్రకాష్‌నగర్‌లోని జీడీసీసీ బ్యాంకులో ఏజీఎంగా పదోన్నతి పొందిన బత్తుల బాలకృష్ణారెడ్డిని శనివారం ఘనంగా సన్మానించారు. బ్యాంకులో వివిధ హోదాల్లో పనిచేసి ఖాతాదారులకు, రైతులకు విలువైన సేవలను బాలకృష్ణారెడ్డి అందించారని డీసీఓ, డీసీఏఓ యు.నాగ శ్రీనివాస్, దేవిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఏజీఎంగా బాలకృష్ణారెడ్డి మరిన్ని సేవలు అందించి బ్యాంకు పురోభివృద్ధికి తోడ్పలన్నారు. శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రజిని, రమేష్‌రెడ్డి, సూపర్‌వైజర్ రవికుమార్, లక్ష్మీనారాయణ, లక్ష్మీ పసన్న, రమాదేవి, సీతవోలు పొలిమేర వెంకటరెడ్డి, కంటు శ్రీనివాస్, రామాంజనేయులు, రాంబాబు, రహీం, శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించి తిరిగి రుణాలు పొందిలి



బొల్లాపల్లి: మండల కేంద్రంలోని వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో గ్రామ సమైఖ్య సంఘాలకు శనివారం ఏపీఎం రంగారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఏపీఎం మాట్లాడుతూ ఈ–బుక్ కీపింగ్‌పై ప్రతి ఒక్కరూ తెలుసుకుని ఉండాలన్నారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించే విధంగా సీసీలు, గ్రామ సమైఖ్య సంఘాలు శ్రద్ధ తీసుకోవాలన్నారు. నేటికి స్త్రీ నిధి రూ.1.81 కోట్లు, ఉన్నతి పథకంలో 834 మందికిగాను రూ.2.20 కోట్ల మేర నిధులు రుణాలు అందజేసినట్లు, వీటి రికవరీ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రుణాలు చెల్లించిన వారు తిరిగి రుణాలు చెల్లించాలని, మండల స్థాయిలో 1556 గ్రూపులు, వాటి ఖాతాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమీక్షలో సీసీలు, వీ.ఓ.ఎ.లు పాల్గొన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట



రొంపిచర్ల: మండలంలోని కొనకంచివారిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోవిందాంబ సమేత శ్రీమత్ విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి ప్రతిష్టా మహోత్సవాలు శనివారం వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నంవిగ్రహ జీవధ్వజ స్తంభ, విమానశిఖర ప్రతిష్టా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమాలను నారాయణం వెంకట హనుమంత చార్యుల పర్యవేక్షించారు.

మత్స్య సంపద అభివృద్ధికి కేంద్ర, రాష్ట్రాల కృషి ఎనలేనిది

ప్రభుత్వ విప్ పీఆర్కే



మత్స్య సంపద ట్రాన్స్‌పోర్టు వాహనాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

మాచర్ల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో మత్స్య సంపద అభివృద్ధికి, ప్రజలకు సబ్సిడీ ద్వారా లక్షల రూపాయలు, వాహనాలు కేటాయించడం జరుగుతుందని పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం ఆయన మార్కెట్ యార్డులో రూ. 21.60 లక్షలతో ప్రధాని యోజన మత్స్య సంపద వాహనాన్ని ఒప్పిచర్లకు చెందిన బి శ్రీనివాసరావు అయిన లబ్ధిదారునికి అందజేసి మాట్లాడారు. రాష్ట్రంలో మత్స్య సంపదకు సీఎం జగన్ విశేష కృషి సల్పుతున్నారన్నారు. అందులో భాగంగానే రూ. 21.60 లక్షలతో ఎస్సీ ఎస్టీ, బిసిలకు రూ. 8 లక్షల సబ్సిడీతో వాహనాలు అందించడం జరిగిందన్నారు. మత్స్యకారులకు ఎంతో మేలు చేసే ఈ పథకం మత్స్య సంపద పెంచేందుకు ఉపయోగపడుతుందన్నారు. వాహనం అందజేత కార్యక్రమంలో పల్నాడు జిల్లా మత్స్యశాఖ డెవలప్‌మెంట్ అధికారి ఎస్ సంజీవరావు, స్థానిక అధికారి టివిఎ శ్రీనివాసరావు, కారంపూడి, మాచర్ల మత్స్యకార సంఘ నాయకులు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పీఆర్కే వాహనాన్ని డ్రైవ్ చేశారు.

వార్డు మెంబర్ ఉప ఎన్నికల్లో షేక్ మీరాభి గెలుపు



షేక్ మీరాభి (ఫైల్)

మాచవరం: ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని పిల్లుట్ల గ్రామ పంచాయతీ తొమ్మిదో వార్డు మెంబర్ ఎన్నికకు శనివారం జరిగిన ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపర్చిన అభ్యర్థి షేక్ మీరాభిసైదులు (ముజావర్) మూడు ఓట్ల మెజారిటీతో గెలుపొందినట్లు ఎంపీడీఓ యు.వరప్రసాద్ తెలిపారు. మొత్తం 234 ఓట్లకు గానూ 176 ఓట్లు పోలయ్యాయి. వాటిలో ఒకటి ఇన్‌వ్యాలీడ్ కాగా టీడీపీ బల పర్చిన అభ్యర్థి బాహాటం వెంకటలక్ష్మికి 86 ఓట్లు రాగా, షేక్ మీరాభికి 89 ఓట్లు వచ్చినట్లు ఆయన తెలిపారు. విజయం సాధించిన మీరాభికి ధృవీకరణ పత్రం అందజేశారు. విజయంపై వైఎస్సార్ సీపీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు.

మోర్జంపాడులో వార్డు మెంబర్ ఎన్నిక ఏకగ్రీవం...

మండలంలోని మోర్జంపాడు ఒకటో వార్డు మెంబర్ ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు ఈఓపీఆర్‌డీ డి.వెంగళరావు తెలిపారు. వార్డు మెంబర్ ఎన్నికకు రెండు నామినేషన్లు దాఖలు కావడంతో, కంకర పార్వతమ్మ నామినేషన్ ఉపసంహరణ చేసుకోవడంతో వైఎస్సార్ సీపీ బలపర్చిన బత్తుల రమాదేవి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. వార్డు మెబర్లుగా ఎన్నికైన వారికి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

చినగార్లపాడు ఐదో వార్డు ఎన్నిక ఏకగ్రీవం

కారెంపూడి: మండలంలోని చినగార్లపాడు గ్రామ పంచాయతీ ఐదవ వార్డు మెంబర్‌గా వైఎస్సార్ సీపీ సానుభూతిపరురాలు జిడుగు సుమతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆమె ఎన్నికను ధ్రువీకరిస్తూ ఎన్నికల అధికారి బి వెంకటేష్ శనివారం ఆమెకు ధ్రువీకరణ పత్రం అందించారు. ఆమెకు పోటీగా మరొకరు వేసిన నామినేషన్ తిరస్కరణకు గురి కావడంతో సుమతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇక్కడ వార్డు మెంబర్‌గా కొనసాగిన షేక్ ఫాతిమా మృతి చెందడంతో ఈ ఎన్నిక జరిగింది.

మున్సిపల్ చైర్మన్‌కు పలు సంఘాల ఆధ్వర్యంలో సత్కారం



మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబుకు పలువురు సత్కారం

మాచర్ల: మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మాచర్ల చిన ఏసోబు శనివారం పలువురు దళిత సంఘాల నాయకులు సత్కరించారు. పురపాలక సంఘ కార్యాలయంలో ఆయనను సిటియు జిల్లా నాయకుడు అబ్రహం లింకన్ పురపాలక సంఘ ఉద్యోగులు, దళిత సంఘాల నాయకులు కిన్నెర చిన నాగేశ్వరరావు, నాగెండ్ల కాశయ్య, కంభంపాటి మరియదాసు, కంభంపాటి మోషే, ఆయా సంఘాల నాయకులు పూలమాలలు, శాలువాలతో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు ను ఘనంగా సత్కరించి అభినందించారు.

నేడు ఆర్టీసీ బోర్డు డైరెక్టర్ రాక

పిడుగురాళ్ల: పట్టణంలోని ఆర్టీసీ డిపోకు ఆర్టీసీ బోర్డు డైరెక్టర్ రాజారెడ్డి ఆదివారం రానున్నట్లు ఆర్టీసి డిపో మెనేజర్ విశ్వేరరావు శనివారం తెలిపారు. డిపోలో సిబ్బందికి కావలసిన సౌకర్యాలు, సిబ్బంది విధుల పనితీరు, ప్రయాణికుల సౌకర్యార్థం నిర్వహించాల్సిన అభివృద్ధి పై పరిశీలించే అవకాశం ఉందని డిపో మెనేజర్ తెలిపారు.

నేడు బీఎల్ఓలతో సమీక్ష సమావేశం

గురజాల : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఉదయం 10 గంటలకు బీఎల్ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ మీసాల దానియేలు సూచించారు. ఇంటింటా జరుగుతున్న ఓటర్ సర్వేపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని బీఎల్ఓలు అందరూ విధిగా హాజరుకావాలన్నారు.

ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలి

గురజాల : జగనన్న కాలనీల్లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని తహసీల్దార్ మీసాల దానియేలు సూచించారు. నగర పంచాయతీలో గల లేఆవుట్‌లను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీల్లో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. అదే విదంగా కాలనీల్లో నిర్మాణం చేస్తున్న గృహాలను పరిశీలించి యజమానులతో మాట్లాడి త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ అన్నదాత మోహన శ్రీనివాస్, తదితరులున్నారు.

మేజర్ కాలువల్లో పూడికతీత

నాదెండ్ల: కొద్దిపాటి వర్షానికే మురుగు కాల్వలు నిండి రోడ్లు బురదమయం అవుతున్న నేపథ్యంలో మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. జాతీయ రహదారి వెంబడి చెక్‌పోస్టు నుంచి కుప్పగంజివాగు వరకు ఉన్న ప్రధాన మురుగుకాలువలో పూడికతీత పనులు చేపట్టారు. ఇటీవల వర్షాలకు మురుగుకాలువలు నిండి సర్వీసు రోడ్లు జలమయమయ్యాయి. దీంతో స్థానికులు, వాహనచోదకుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో చర్యలు చేపట్టారు. సాధినేని చౌదరయ్య హెల్త్ క్లబ్, కొత్త మార్కెట్ యార్డు ఎదురుగా ప్రధాన డ్రైన్‌లో ఉన్న పిచ్చిమొక్కలు, సిల్టును తొలగించారు. పట్టణంలోని కొంతభాగం మురుగునీరు కుప్పగంజివాగులో కలవాల్సి ఉండగా, కాలువలకు అడ్డుగా ఉన్న చెత్తా చెదారాలు తొలగించారు. శనివారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ, వైస్ చైర్మన్లు వలేటి వెంకటేశ్వరరావు, కొలిశెట్టి శ్రీనివాసరావు, 15వ ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు కోటా నాయక్, కౌన్సిలర్ రాజేంద్ర, భరత్ పరిశీలించారు.

ఉత్తమ సేవలతోనే గుర్తింపు



ఉత్తమ ప్రతిభ అవార్డు గ్రహీత తహసీల్దార్‌ను సన్మానిస్తున్న అధికారులు, నేతలు

రెంటచింతల: గౌరవ ఇన్‌చార్జి మంత్రి కారుమూరు వెంకట నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ చేతుల మీదుగా ఆగస్టు 15న జిల్లా స్థాయి ఉత్తమ ప్రతిభ అవార్డును అందుకున్న తహసీల్దార్ కట్టేకోట పుల్లారావును పల్నాడు జిల్లా అభివృద్ధి అధికారి, ఇన్‌చార్జి ఎంపీడీఓ యల్లా మహాలక్ష్మి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి శనివారం దుశ్యాలవలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంతో పాటు మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి చేసిన సేవలను గుర్తించి ఉన్నతాధికారులు ఉత్తమ ప్రతిభ అవార్డుతో సత్కరించినట్లు తెలిపారు. మంచి అధికారిగా ప్రజల మన్ననలను పొందిన ఆయన రానున్న రోజుల్లో ఉన్నతస్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. వారి వెంట ఈఓపీఆర్డీ సీహెచ్ రామచంద్రరావు, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

శ్రీనివాసరెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి

రెంటచింతల: మండల పీఆర్ఏఈగా అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ఇటీవల పీఆర్‌డీఈగా పదోన్నతి పొందిన పాశం శ్రీనివాసరెడ్డి అధికారులకు ఆదర్శంగా తీసుకోవాలని పల్నాడు జిల్లా అభివృద్ధి అధికారి, ఇన్‌చార్జి ఎంపీడీఓ యల్లా మహాలక్ష్మి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శ్రీనివాసరెడ్డికి ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వారు పూలమాలలు, దుశ్యాలవలతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. 32 సంవత్సరాలుగా ఎక్కడ ఏఈగా విధులు నిర్వహించినా ఆ ప్రాంత నేతలతో, ప్రజలతో కలిసిపోయి మంచి అధికారిగా పేరు పొందడంతో పాటు అధికారుల సహకారంతో ప్రభుత్వ గుర్తింపు పొందుతున్నారని కొనియాడారు. ఏఈగా శ్రీనివాసరెడ్డి చేసిన సేవలను గుర్తించిన ఉన్నతాధికారులు వరుసగా రెండుసార్లు రాష్ట్ర ఉత్తమ ఇంజినీర్‌గా, పలు మార్లు జిల్లా ఉత్తమ అధికారిగా అవార్డులతో సత్కరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ సీహెచ్ రామచంద్రరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ డీఈకి సత్కారం

మాచర్ల: నియోజక వర్గంలోని వివిధ మండలాల్లో పంచాయతీరాజ్ ఏఈ గా సేవలందించి ఉన్నతాధికారుల మన్ననలతో డీఈగా పదోన్నతి పొందిన పాశం శ్రీనివాసరెడ్డి మరింత సమర్ధవంతంగా సేవలందించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి అన్నారు. శనివారం పంచాయితీరాజ్ కార్యాలయంలో డీఈని సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఏఈ వెలుగొండారెడ్డి తదితరులున్నారు.

ఫ్రెండ్స్ ఇన్ నీడ్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

పార్టీ యువజన ప్రధాన కార్యదర్శి పీవీఆర్



పీహెచ్‌సీకి అందచేసిన బెడ్స్‌తో పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి

రెంటచింతల: మండల ప్రజలకు 5 సంవత్సరాల నుంచి ఫ్రెండ్స్ ఇన్ నీడ్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల పార్టీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం ఫ్రెండ్స్ ఇన్ నీడ్ ఫౌండేషన్ 6వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా స్థానిక పీహెచ్‌సీకి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పీవీఆర్ చేతుల మీదుగా 5 బెడ్స్‌ను అందచేసి మాట్లాడారు. ఫౌండేషన్ సభ్యులు నేతృత్వంలో ఉచిత రక్తదాన శిబిరాలు ఏర్పాటు, మహిళలకు కుట్టు మిషన్ల ద్వారా శిక్షణ, ప్లాస్టిక్ కవర్ల నిర్మూలనకు గోనె సంచులు పంపిణీ, వాతావరణ కాలుష్యం నివారణకు మట్టి వినాయకుని విగ్రహాలు పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలను చేపట్టి నేటి యువతకు ఆదర్శంగా నిలిచి మార్గదర్శకులుగా నిలిచారన్నారు. పీహెచ్‌సీకి వచ్చే రోగుల పట్ల ప్రేమ పూర్వకంగా వైద్యసేవలు అందించాలని కోరారు. అనంతరం విశ్వమాత మదర్‌తెరిసా విగ్రహానికి పీవీఆర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళుఅర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, వైస్ ఎంపీపీ ఏరువ శౌర్రెడ్డి, పౌండేషన్ అధ్యక్షుడు పేరం చెన్నారెడ్డి, మెడికల్ ఆఫీసర్ నర్రా కృష్ణారెడ్డి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పూజల రామయ్య, యూత్ అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి, పార్టీ నాయకులు ఏరువ విజయభాస్కర్‌రెడ్డి, పేర్ల ముత్తయ్య, వెన్నా వెంకటేశ్వరరెడ్డి, తుమ్మా ఇన్నారెడ్డి, పౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రచ్చమల్లపాడులో ప్రతిష్ట మహోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ



దేవాలయ ప్రతిష్టల పోస్టర్లను విడుదల చేస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే, పీవీఆర్‌లు

వెల్దుర్తి: మండలంలోని రచ్చమల్లపాడులో ఈ నెల 22 నుంచి 26వ తేదీ వరకు బొడ్రాయి, పోలేరి మాత, పెద్దమ్మ తల్లి స్వామి వార్ల శిలావిగ్రహ ప్రతిష్ట పోస్టర్లను ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మూడు జిల్లాల వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు శనివారం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అందరూ కలిసికట్టుగా ఈ ప్రతిష్ట మహోత్సవం జరుపుకోవడం సంతోషకరమన్నారు. కార్యక్రమాన్ని గ్రామస్తులంతా విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట బ్రహ్మయ్య, పార్లపల్లి పెద గాలయ్య, కండ్లకుంట సర్పంచ్ పిన్నెల్లి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్‌లు తోట ఆంజనేయులు, తోట వెంకటేశ్వర్లు, గారపాటి వెంకట్రామయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు చింతా ఆదినారాయణ, రామిరెడ్డి, తంగిరాల శివారెడ్డి, పార్లపల్లి చిన గాలయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు 200 ప్లేట్లు వితరణ



గణిత శాస్త్ర ఉపాధ్యాయులు హనుమరెడ్డిని సత్కరిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

శావల్యాపురం: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల్లోని గణితశాస్త్ర ఉపాధ్యాయులు నాగిరెడ్డి హనుమరెడ్డి తన వంతు సహాయంగా మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులు భోజనం చేసేందుకు అవసరమైన స్టీలు ప్లేట్లు రూ.15 విలువ చేయు 200 ప్లేట్లు వితరణ చేసినట్లు శావల్యాపురం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బోడ్డపాటి విజయలక్ష్మి శనివారం తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ ఆంగ్లబోధకులు బెజవాడ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు రాగుల రాధాకృష్ణమూర్తి, రాధాకృష్ణ, నిర్మల, వసందరావు, గురుబాబు, పి.సురేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మవారి జన్మనక్షత్ర పూజలు



లక్ష మల్లెల అలంకరణలో అమ్మవారు

నాదెండ్ల: గణపవరంలో నూతనంగా నిర్మించిన కోదండరామాలయంలో వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మ నక్షత్ర పూజలు శనివారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి లక్ష మల్లెపూలతో అలంకరించారు. మ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. గ్రామానికి చెందిన బాదం వెంకటసుబ్బారావు, లక్ష్మీ శేషమాంబ దంపతులు ప్రసాదాల వితరణ చేశారు.

శావల్యాపురంలో...

శావల్యాపురం: గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పునరుద్ధరణ పనుల నిమిత్తం రూ. 2 లక్షల 116 రూపాయలు భక్తులు అందజేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ భీమని అంకారావు–మస్తానమ్మ దంపతులు తమవంతు విరాళంగా అందజేసినట్లు వినుకొండ పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులు శనివారం తెలిపారు.

సర్వేపై పూర్తిస్థాయి శ్రద్ధ తీసుకోవాలి

బొల్లాపల్లి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ కార్యక్రమాల సూచికలపై సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎంపిడిఓ షేక్ జిలానీబాషా మాట్లాడుతూ విద్య, వైద్యం, పంచాయతీరాజ్, నాడు–నేడు, మన ప్రభుత్వం కార్యక్రమాలపై సర్వే వేగవంతం చేయాలని సూచించారు. మండలంలో ప్రభుత్వ సూచికల్లో సర్వే వెనుకంజ ఉన్న సర్వేను సిబ్బంది శ్రద్ధతీసుకొని జిల్లాస్థాయిలో ముందంజలో సాగేవిధంగా కృషి చేయాలన్నారు. పలు ప్రభుత్వ కార్యక్రమాల పనుల పురోగతి గురించి వివరించారు. స్పందన అర్జీలు, వైఎస్సార్ బీమా, వైఎస్సార్ చేయూత, అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. సమీక్షలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, సంక్షేమ విద్య ఇంజనీరింగ్ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

గురజాడ సేవలు యువతకు స్ఫూర్తి

కలెక్టర్ శివశంకర్



సాహిత్య మేళాలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

నరసరావుపేట ఈస్ట్: నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు సమాజానికి అందించిన సేవలు నేటి యువతకు స్ఫూర్తి కావాలని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆకాంక్షించారు. ప్రకాష్‌నగర్‌లోని టౌన్‌హాల్‌లో నెలనెలా.. సాహిత్య మేళా కార్యక్రమంలో భాగంగా శనివారం గురజాడ అప్పారావు సాహిత్య, సామాజిక సేవ అంశంపై సాహిత్య మేళా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ, తెలుగు భాష, సాహిత్యం, సామాజిక అంశాల పట్ల గురజాడ సేవలు స్ఫూర్తిగా నిలవాలన్నారు. క్రమశిక్షణ, దేశభక్తి, సాహిత్యం, పఠనాసక్తి, భాషపై పట్టు సాధించాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఉన్న దురాచారాలు రూపుమాపేందుకు యువతను వైతాళికులు మాత్రమే చైతన్య పరచగలరని తెలిపారు. తొలుత కలెక్టర్ శివశంకర్, జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్‌లు తెలుగుతల్లి, గురజాడ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు దేశభక్తి గీతాలను ఆలపించి సభికులను చైతన్యపరిచారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్, శ్రీనాథ సాహితీ పరిషత్ కార్యదర్శి స్వర్ణ చినరామిరెడ్డి, రిటైర్డ్ ఆంధ్రోపన్యాసకులు డాక్టర్ చేరెడ్డి మస్తాన్‌రెడ్డి, డాక్టర్ వి.ఎస్.ఎస్. అయ్యంగార్, డాక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అనురాధకు ఏఎన్‌యూ పీహెచ్‌డీ ప్రదానం



పీహెచ్‌డి పట్టా అందుకుంటున్న అనురాధ

దాచేపల్లి : మండలంలోని పెదగార్లపాడుకు చెందిన కిలార్ అనురాధ పీహెచ్‌డి పట్టా శనివారం అందుకున్నారు. ఆచార్య నాగార్జున యూనివర్శిటీ ఉమెన్స్ స్టడీస్ సెంటర్‌లో గ్రామీణ మహిళలపై గృహ హింస అనే అంశంపై అనురాధ పరిశోధన చేసి గ్రంథం తయారు చేసి యూనివర్శిటీకి అందించారు. రీసెర్చ్ డైరెక్టర్‌గా వ్యవహరించిన ఆచార్య వి. వెంకటేశ్వర్లు గ్రంథాన్ని పరిశీలన చేసి అనురాధకు పీహెచ్‌డి అందించేందుకు ప్రతిపాదించారు. యూనివర్శిటీ ద్వారా అనురాధకు పీహెచ్‌డి అందించిన్నట్లు రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్ పి. కిరణ్మయి చెప్పారు. ప్రస్తుతం అనురాధ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వార్డు వేల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. పీహెచ్‌డి అందుకున్న అనురాధను ఎంపీపీ కటకం జయశ్రీ, జెడ్పీటీసీ మూలగొండ్ల కృష్ణకుమారి, నగర పంచాయతీ చైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మ తదితరులు అభినందించారు.

ఏఎస్ఐ కుటుంబానికి ఆర్థిక సహాయం

చెక్కులు పంపిణీ చేసిన అడ్మిన్ ఎస్పీ



ఏఎస్ఐ భార్యకు ఆర్థిక సహాయం అందజేస్తున్న అడ్మిన్ ఎస్పీ రాఘవేంద్ర

నరసరావుపేట: జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆదేశాల మేరకు క్యాన్సర్ వ్యాధితో మృతి చెందిన ఏఎస్ఐ చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబానికి జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) ఆర్.రాఘవేంద్ర రూ.1.5 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఎస్ఐ సతీమణి పుణ్యాల వెంకట రమణకు కార్పస్‌ఫండ్ రూ.1 లక్ష, విడో ఫండ్ కింద మరో రూ.50 వేల చెక్కులను అందజేశారు. ఏఎస్ఐ కుటుంబానికి శాఖాపరంగా రావాల్సిన మిగిలిన అన్నీ బెనిఫిట్స్ సకాలంలో అందజేస్తామని, భవిష్యత్‌లో పోలీస్‌శాఖ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఏఎస్ఐ నరసరావుపేట టుటౌన్ పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఈ ఏడాది ఏప్రిల్ 26 తేదీన మృతిచెందారు. ఏఓ కేడీపీ రామారావు, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి. మాణిక్యాలరావు పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ ఆయాలు

నరసరావుపేట: చిన్న వయస్సులోనే బాలికలకు బాల్యవివాహాలు చేయటమనేది చట్ట రీత్యా నేరమని, దీంతో పాటు వారి ఆరోగ్యానికి ప్రతిబంధకంగా మారుతుందని ఐసీడీఎస్ సీడీపీఓ బి.మాణిక్యాలరావు పేర్కొన్నారు. బాల్యవివాహాలపై ప్రజలకు అవగాహన నిమిత్తం శనివారం ఐసీడీఎస్ కార్యాలయం నుంచి బీసీ కాలనీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సెక్టారు పర్యవేక్షకులు టి.వెంకటరమణ, ఎం.వెంకటలక్ష్మి, షేక్ గౌస్య, ఎం.వాణి, షేక్ షరీన్ పాల్గొన్నారు.

ఖైదీలకు నాణ్యమైన భోజనం అందించండి

నరసరావుపేట టౌన్: ఖైదీలకు అందించే ఆహారంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆశీర్వాదం పాల్ అన్నారు. శనివారం సబ్‌జైలును సందర్శించిన ఆమె ఖైదులను ఉద్దేశించి మాట్లాడారు. సబ్‌జైల్‌లో పారిశుద్ధ్యం, అందించే వైద్యసదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. లోక్ అదాలత్, మాదక ద్రవ్యాల నిరోధక చటాల గురించి వివరించారు. ఉచిత న్యాయ సహాయం పొందే విధి విధానాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సబ్‌జైలర్ రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు.